# భారతీయ జనతా పార్టీ


(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787


తేదీ: జనవరి 15, 2014

## <u>బీజేపి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారి పత్రికా ప్రకటన</u>

క్రొత్త ఢిల్లీ, జనవరి 15, 2014: బీజేపి యొక్క జాతీయ కార్య వర్గం, జాతీయ మండలుల మూడు రోజుల సమావేశాలు జనవరి 17, 2014 నాడు 'సుపరిపాలన ద్రుక్పదానికి' కట్టుబడి ఉంటాము అన్న లక్ష్యంతో, ప్రారంభించ నున్నది.

బీజేపి జాతీయ కార్యవర్గ సమావేశం జనవరి 17 నాడు జరుగుతుందని, జనవరి 18, 19 తేదీలలో జాతీయ మండలి సమావేశం రాంలీలా మైదానంలో జరుగుతుందని పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ బ్బాస్ నక్వి చెప్పారు. జాతీయ కార్యవర్గ సమావేశం ఉదయం 11 గంటలకు ఎం.డి.ఎం.సి. సభాగృహంలో జరుగుతుంది. జాతీయ మండలి సమావేశం జనవరి 18 నాడు ఉదయం 10 గంటలకు మొదలయ్యి, జనవరి 19 నాడు సాయంత్రం ముగుస్తుంది.

జాతీయ కార్య నిర్వాహక సభ్యులు, జాతీయ కార్య వర్గ సభ్యులు, జాతీయ మండలి సభ్యులూ జాతీయ మండలి సమావేశంలో పాల్గొంటారు. వివిధ విభాగాల కార్య వర్గసభ్యులు, సెల్లుల జాతీయ సమన్వయ కర్తలు, ఉపసమన్వయ కర్తలు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ సభ్యులు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, రాష్ట్ర విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర సెల్లుల సమన్వయ కర్తలు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మేయర్, ఉపమేయర్లు, జిల్లా పంచాయతుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, లోక్ సభ నియోజక వర్గాల సమన్వయకర్తలు, సంరక్షకులు, ఈ సమావేశంలో పాల్గొంటారు, అని శ్రీ నక్వి గారు అన్నారు.

మూడు రోజుల పాటు జరిగే జాతీయ కార్య వర్గం, మండలి సమావేశాల్లో సామాజిక, రాజకీయ, జాతీయ రక్షణ, అంతరంగిక భద్రత లాంటి విషయాలను గురించి చర్చిస్తారు, అని శ్రీ నక్వి గారు అన్నారు. శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 'సుపరిపాలన ద్రుక్పదంతో' వచ్చే లోక్ సభ ఎన్నికల్లో పొందాల్సిన సఫలతపై సుదీర్ఘ చర్చ అక్కడ జరుగనున్నది. ఈ సమావేశాలు పార్టీ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగ్ గారి ప్రసంగంతో ప్రారంభమవుతాయి.

“పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లాల్ కృష్ణ అద్వాని గారు, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు, రాజ్య సభ ప్రతిపక్ష ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు, శ్రీ మురళి మనోహర్ జోషి గారు, శ్రీ ఎం వెంకయ్య నాయుడు గారు, శ్రీ నితిన్ గడ్కరి గారు, బీజేపి పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు, శ్రీమతి వసుంధర రాజే సిందియా గారు, డాక్టర్ రమణ సింగ్ గారు, శ్రీ మనోహర్ పర్రికార్ గారు ఆ సమావేశంలో పాల్గొంటారు,” అని శ్రీ నక్వి గారు చెప్పారు.

మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపి, ప్రజాదరణను, ప్రజల నమ్మకాన్ని చూరగోన్నదని, అని ఆయన అన్నారు. ఈ నమ్మకాన్ని, మద్దతును “ ‘సుపరిపాలన దృక్పదం’ వైపు మళ్ళించడానికి ఈ స్ఫూర్తితో ఈ సమావేశాలు చేపడుతున్నాము. ఇప్పుడు కాంగ్రెస్ యొక్క దుష్పరిపాలన, అవినీతికి వ్యతిరేకంగా దేశంలో విప్లవాన్ని తలపెట్టాము. “ఒక భారత దేశం, శ్రేష్టమైన భారత దేశం” ను సాధించడమే లక్ష్యంగా ప్రజలు బీజేపిని, శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జాతీయ మండలి సమావేశంలో పదివేల మందికిపైగా కార్యకర్తలు పాల్గొంటారని ఆయన అన్నారు - ఆంధ్ర ప్రదేశ్ నుండి 600 మంది, అండమాన్-నికోబార్ నుండి 50 మంది, అరుణాచల్ ప్రదేశ్ నుండి 95 మంది, అస్సాం నుండి 250 మంది, బీహార్ నుండి 500 మంది, ఛత్తీస్ గర్ నుండి 300 మంది, దాద్రా-నాగర్ హవేలి నుండి 40 మంది, డామన్-దియుల నుండి 35 మంది, ఢిల్లీ నుండి 260 మంది, గోవా నుండి 60 మంది, గుజరాత్ నుండి 750 మంది , హర్యానా నుండి 200 మంది , హిమాచల్ ప్రదేశ్ నుండి 200 మంది , జమ్మూ-కాశ్మీరు నుండి 195 మంది, ఝూర్ఖండ్ నుండి 250 మంది, కర్నాటక నుండి 450 మంది, కేరళ నుండి 140 మంది, లక్షద్వీప్ నుండి 30 మంది, మధ్య ప్రదేశ్ నుండి 900 మంది, మహారాష్ట్ర నుండి 700 మంది, మణిపూర్ నుండి 12 మంది , మేఘాలయ నుండి 30 మంది , మిజోరాం నుండి 18 మంది , నాగాలాండు నుండి 20 మంది, ఒడిశా నుండి 275 మంది, పాండిచేర్రి నుండి 50 మంది, పంజాబ్ నుండి 250 మంది, రాజస్తాను నుండి 650 మంది, సిక్కిం నుండి 30 మంది, తమిళనాడు నుండి 270 మంది, త్రిపుర నుండి 30 మంది , ఉత్తర ప్రదేశ్ నుండి 1200 మంది , ఉత్తరాఖండ్ నుండి 270 మంది, పశ్చిమ బెంగాల్ నుండి 226 మంది.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*